# సూర్య

**చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా**

బుధవారం | 17 జనవరి 2024 | పేజీలు 8


## కాణిపాకంలో పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చే జర్నలిస్టులకు సంక్రాంతి చిరుకానుకలు పంపిణీ

**- సంక్రాంతి చిరు కానుక అందుకొంటున్న చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి కె.ఎం.అశోక్ కుమార్**

**- పూతలపట్టు నియోజకవర్గం మీడియా మిత్రులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు : డాక్టర్ మురళి మోహన్**



**ఐరాల, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మధ్యాహ్నం పూతలపట్టు నియోజక వర్గంలో ని ఐరాల మండలం పరిధిలోని కాణిపాకం గ్రామ పంచాయతీ అగరంపల్లిలో ఉన్న సాయి తేజ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ అద్వార్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిధిగా పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి డాక్టర్ మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా డాక్టర్ మురళీమోహన్ ఐరాల మండలం,తవణంపల్లి వంటి మండలాల్లో పత్రిక విలేకర్లు, ఎలాక్ట్రనిక్ మీడియా మిత్రులను ప్రత్యేకంగా ఆహ్వానం

మిగతా 2 లో

## పండుగ వేళ ఏం కొనలేం...ఏం తినలేం

**- నిత్యవసర వస్తువుల ధరలకు రెక్కలు - సామాన్యుల ఇక్కట్లు**

**- ధరల నియంత్రణ గాలికొదిలేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు**

**- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులు**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** కూరగాయలు కొనేందుకు మార్కెట్ కు వెళ్తున్న వినియోగదారులకు వాటి ధరలు చూసి గుండెల్లో దడపుడుతుంది.భారీగా పెరిగిన ధరలతో సామాన్యులు కూరగాయలు కొనాలంటే వణికి పోతున్నారు.ఒక వైపు నత్యవసర సరుకులు విపరీతంగా పెరిగిపోవడం,దీనికి తోడు కూరగాయల ధరలపై నియంత్రణ కూడా లేక పోవడంతో పండుగ వేళ ఏం కొనలేక...ఏం తినలేని సామాన్యుల పరిస్థితి దాపురించినది.

**పేద, మద్యతరగతి కుటుంబాల పై ఆర్థిక భారం**

నిత్యం పెరుగుతున్న నిత్యవసరాల ధరలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి.నిత్యవసర వస్తువుల ధరలు ఎక్కువగా ఉండటం తో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడింది.ధరల నియంత్రణ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ ధరల నియంత్రణ లేకుండాపోతుంది.కమిటీ గురించి ఎవరికీ పట్టింపు లేకుండా పోయినది.పెరుగుతున్న ధరలను నియంత్రించడం లేదు.ప్రస్తుతం మార్కెట్ లో కిలో టమాట ధర ,పచ్చిమిరపధర కూడా పెరిగాయి.దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో రూ.60-70 పై గానే

మిగతా 2 లో

## కోడిగిత్తల జోరు...రంకేసిన కోడిగిత్త... యువత బేజారు

**- రంగంపేట గ్రామంలో జల్లికట్టు సంబరాలు**

**- కొడిగిత్తజ జోరు - యువకుల బేజారు**

**- పలువురి యువకులకు గాయాలు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్**

జల్లికట్టు అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం ఫేమస్. చంద్రగిరి నియోజకవర్గంలో రంగంపేటలో జరిగే జల్లికట్టును తిలకించడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు రావడం ఆనవాయితీ.. పోలీసులు జల్లికట్టును నిర్వహించకూడదని చెప్పినప్పటికీ ఇక్కడ జల్లికట్టును నిరూపిస్తారు... అదే ఇక్కడ ఫేమస్..



సంక్రాంతి పండుగ మూడవరోజు కనుమ పండుగ సందర్భంగా చంద్రగిరి మండలం రంగంపేటలో జల్లికట్టు సంబరాలు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పశువుల జోరుకు యువకులు బేజారు పడగా అనేక మంది యువకులకు గాయాలైయ్యాయి.

పశువుల పండుగ సందర్భంగా రంగంపేట గ్రామంలో గురువారం ఉదయం గ్రామ కులదేవత కాటమరాజుకు గ్రామస్థులు పూజలు చేశారు. అనంతరం కాటమరాజ అలయం నుంచి కత్తిని ఊరేగింపుగా తీసుకొచ్చి పశువుల కోట్టం వద్ద విశేష పూజలు చేశారు. అనంతరం పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించు కొనేందుకు వేలాదిమంది ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు. పండుగను తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి రంగంపేట గ్రామస్తులు పెద్ద ఎత్తున పశు వులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహాంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలిపెట్టారు. పశు వులను నిలువరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొన్ని పశువులు తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు కేరింతలు కొట్టుతూ విజయ గరర్వంతో పశువులకు జేజేలు చెప్పారు.

**పశువుల కొమ్మును వంచి....**

రంగంపేటలో జల్లికట్టు సందర్భంగా వచ్చిన పశువులను నిలువరించేందుకు పలువురు యువకులు విశ్వ ప్రయత్నం

మిగతా 2 లో

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం

**- గోమాత పరిరక్షణకుప్రతి ఒక్కరు ప్రతిన బూనాలి**



**- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పిలుపు నిచ్చారు. తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా గో మహొత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ, గోవు గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు గోపూజ కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టినట్టు తెలిపారు. తిరుపతి, పలమనేరులోని గోశాలల్లో 2,500కు పైగా గోవులు ఉన్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవారి ఉత్సవాలలో, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవాల్లో, స్థానిక ఆలయాలలో జరిగే ఉత్సవాలలో గో శాలలోని ఏనుగులు, అశ్వాలు, వృషబాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుమల శ్రీవారికి దేశీయ గో జాతుల పాల నుండి తీసిన వెన్నను సమర్పిస్తున్నట్లు తెలియజేశారు. పూర్వకాలం నుండి కనుమ పండుగ రోజున గోపూజకు చాల ప్రాదాన్యత ఉందన్నారు. గోవును పూజించడం వలన పాడిపంటలు పుష్కలంగా

మిగతా 2 లో

## చంద్రగిరిలో ఫ్లెక్సీల రగడ

**- టీడీపీ ఫ్లెక్సీలను తొలగించేందుకు అధికారుల ప్రయత్నం : అడ్డుకున్న టిడిపి శ్రేణులు**

**- చెవిరెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి-తెదేపా శ్రేణులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినాలలో చివరి రోజు అమ్మవారి కొండ చుట్టు ఉత్సవాలను చంద్రగిరిలో వైభవంగా నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రహదారులకు పక్కన భక్తులను ఆహ్వానించే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ యువత ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించేందుకు చంద్రగిరి పంచాయతీ ఈవో మహేశ్వరయ్య మంగళవారం ఉదయం తమ సిబ్బందితో ఫ్లెక్సీలు వద్దకు చేరుకుని తొలగించే ప్రయత్నం చేశారు. తాము ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టు ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు ఆహ్వానం పలికే విధంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వీటిని మీరు ఎలా తొలగిస్తారని టిడిపి శ్రేణులు అడ్డుకోవడం జరిగింది. దీంతో కొద్దిసేపు పంచాయతీ ఈవో తెలుగుదేశం పార్టీ యువత మధ్యన వాగ్వాదం నెలకొంది. ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతి లేని కారణంగానే పై అధికారుల ఆదేశంతో తొలగించడానికి వచ్చామని ఈవో వివరణ ఇచ్చినప్పటికీ యువత అందుకు సుముఖత చూపలేదు. అప్పటికప్పుడే అనుమతి కోసం చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తూ మండల అభివృద్ధి అధికారానికి కాపీ జత

మిగతా 2 లో

## పుంగనూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి

**కల్లూరు మేజర్ న్యూస్ :** పులిచెర్ల మండలం కల్లూరు సమీపంలో పాలెం కొండపైన వెలసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సదుం మండలం ఎర్రతివారిపల్లెలో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి చెల్లించడం జరిగింది. సోమల మండలంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పర్యటన నంజంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్కూల్ అవరణ లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రిఅనంతరం సైన్స్ ఫెయిర్ లో బాగంగా విద్యార్థులు సిద్ధం చేసిన వివిధ ప్రాజెక్టులను వీక్షించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.ప్రభుత్వ పాటశాల లో విద్యార్థులకు

మిగతా 2 లో

## అతడే ఓ సైన్యం

**జి జే ఎం పేరు కాదు ఒక బ్రాండ్**

**చిత్తూరు రాజకీయాల్లో నూతన వరవడిని నింపిన యువ నేత**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** జి జే యం పేరు కాదు ఒక బ్రాండ్ చిత్తూరు నియోజకవర్గంలో రాజకీయ సునామీ సృష్టిస్తున్న గురజాల జగన్ మోహన్ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.



తెలుగుదేశం పార్టీ అభివృద్ధి తన ధ్యేయంగా సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. తమ స్వార్థం కోసం సేవా కార్యక్రమాలు చేసే నేతలను ఎందరినో చూసాం, మహానేత ఎన్టీఆర్ ఆశయాలు చంద్రబాబు అడుగుజాడల్లో పార్టీని బలోపేతం చేస్తూ చిత్తూరు నియోజకవర్గంలో పసుపు జెండాను రెపరెపలాడిస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత చిత్తూరు నియోజకవర్గంలో టిడిపి జెండాను భుజానమోసే నేతలే కరువయ్యారు. ఒక్కడొచ్చాడు ఆయనే గురజాల జగన్ మోహన్ అనతి కాలంలో చిత్తూరు నియోజక వర్గంలో

మిగతా 2 లో

## కాణిపాకంలో పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిచే జర్నలిస్టులకు సంక్రాంతి చిరుకానుకలు పంపిణీ

పలికారు. ఈమేరకు డాక్టర్ మురళి మోహన్ చేతులు మీదగా చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి కెయం అశోక్ కుమార్‌కు సంక్రాంతి కనుకగా ఒక జత బట్టలు, రెండు కిలోల స్వీట్ అందజేశారు. అనంతరం ఐరాల, తవణంపల్లి మండలంలోని సుమారు 50 మంది ప్రింట్, ఎలక్ట్రి నిక్ మీడియా మిత్రులకు ఒక జత బట్టలు, రెండు కిలోల స్వీట్ అందజేశారు. తరువాత తేజ హోటల్లో చిరు విందు ఏర్పాటు చేశారు. పూతలపట్టు నియోజక వర్గం పత్రిక విలేఖర్ల, ఎలాక్ట్రనిక్ మీడియా మిత్రులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఐరాల,తవణంపల్లి మండలాలకు చెందిన పత్రిక విలేకర్లు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు టి.గిరి, గోపినాధ్ రెడ్డి, పి. నరేష్, యన్.పార్థసారథి బి.గణపతి, రియాజ్, దుర్వాసులు నాయుడు, రంజిత్, ఐరాల చిన్న, ఎస్ నాగరాజు, లతోపాటు కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ సురేంద్రబాబు (మణినాయుడు) ఐరాల సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ శేషాద్రినాయుడు,ఐరాల మాజీ ఎంపీ టి సి సభ్యులు,దయానంద మందిడి, చిత్తూరు జిల్లా రైతు అధ్యక్షులు హరిబాబు నాయుడు, కాణిపాకం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మధు సూధన్ రావు, హేమాద్రి,బాబు, నరసింహులు నాయుడు, పాల్గొన్నారు.

## కోడిగిత్తల జోరు...రంకేసిన కోడిగిత్త... యువత బేజారు

చేశారు. పశువులకు కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించగలిగారు. వాటికున్న బహుమతులను లాక్కొని కేరింతలు కొడుతూ విజయగర్వంతో చిందులు వేశారు.

**పలువురికి గాయాలు ....**

రంగంపేట గ్రామంలో కనుమ పండగ పురష్కరించుకోని జరిగిన జల్లికట్టు సంబరాలలో పశువులను నిలువరించే క్రమంలో దాదాపు 10 మంది యువకులకు పైగా గాయపడ్డారు. గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలించి గ్రామస్తులు చికిత్స చేయించారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గ్రామంలో యువకులు కమిటీగా ఏర్పడి చర్యలు తీసుకున్నారు.

**ప్రత్యేక అకర్షణగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,**

కనుమ పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు తిలకించేందు తుడా ఛైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, . స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోస్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రంగంపేట యువత, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. వినీల్ కు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు టిడిపి జెండాలతో జై చంద్రబాబు జై నాని అంటూ నినాదాలు చేశారు.

**పులివర్తి వినీల్ కు జేజేలు పలికిన టిడిపి నాయకులు..**

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ రంగంపేటకు వచ్చారు.వినీల్ కు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు టిడిపి జెండాలతో జై చంద్రబాబు జై నాని అంటూ నినాదాలు చేశారు. వినీల్ నడు

కుంటూ జల్లికట్టు వద్దకు వస్తుండగా టిడిపి నాయకులు పూల వర్షం కురిపించారు. టీడీపీ నాయకులు వినీల్ ను తన భుజస్కందాలపై మోసుకుంటూ, జల్లికట్టు నిర్వహిస్తున్న ప్రదేశంలో ఊరేగింపు చేశారు.

## పండుగ వేళ ఏం కొనలేం...ఏం తినలేం

పలుకుతుంది.బియ్యం క్వింటాలు ధర 6 వేలు దాటుతుంది. ఇంత ఉన్నా అధికార యంత్రాంగం ఏమాత్రము దృష్టి సాధించకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుచున్నాయి.వచ్చే రోజులలో పప్పుదినుసులు ధరలు సైతం పెరిగే అవకాశాలు ఉన్నట్లు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.పప్పుల ధరలు సైతం మండిపోతున్నాయి.ఇవన్నీ ప్రజలు ప్రతినిత్యం వంటలకు వాడాల్సిన సరుకులు కాగా పెరగడం తో సామాన్యులకు పెనుభారంగా తయారయ్యాయి.పేద ,మద్యతరగతి ప్రజలు తీవ్ర వేదనకు గురవుచున్నారు.ఊహించని విధముగా పెరిగిన ధరల ధాటికి మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతుంది.

సంపాదన అంతా ఇంటిఖర్చులకే సరిపోతుంది : ప్రతిరోజు పనిచేస్తే రూ.300 నుంచి రూ.400 వరకు సంపాదిస్తున్నా.కుటుంబం లో ఐదుమంది సభ్యులున్నాం.ఇద్దరు సంపాదిస్తున్నాం.వచ్చిన ఆదాయం మొత్తం ఖర్చులకే సరిపోతుంది.పొదుపు మాటదేవుడెరుగు,పిల్లల ఆరోగ్యాలు,చదువుల కోసం

## మొదటి పేజీ తరువాయి

అప్పులు చేయాల్సి వస్తుంది.నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## చంద్రగిరిలో ఫ్లెక్సీల రగడ

చేశారు. మా ఈ ఫ్లెక్సీలు రెండు రోజులు ఏర్పాటుకు ఎలాంటి పంచాయితీ రుసుము చెల్లించడానికైనా తాము సుముఖంగా ఉంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలతోనే మండల అభివృద్ధి అధికారి తమ దిగవస్థాయి సిబ్బందికి ఫ్లెక్సీలు తొలగించడానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెదేపా శ్రేణులు ఆరోపించారు. ప్రాణాలైనా అర్పిస్తాం మా ఫ్లెక్సీలను తొలగించేందుకు ఒప్పుకునేది లేదని వారు భీష్మంచుకున్నారు. గ్రామదేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఏ ఒక్క పార్టీకే పరిమితం కాదని అన్ని పార్టీల ఆరాధ్య దైవం అని ఏ పార్టీ వారైనా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులను ఆహ్వానించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవచ్చని ఇతర పార్టీల నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తమకు అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఒకవేళ ఇందులో స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రమేయం ఉంటే ఇలాంటి చిల్లర రాజకీయాలు తగమని తెదేపా శ్రేణులు సున్నితంగా హెచ్చరించారు. చంద్రగిరి పాతపేట రెడ్డి వీధి సర్కిల్ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ/కటౌట్లు ల విషయంలో ఈ వివాదం చెలరేగింది. అధికారులే దూకుడుగా వ్యవహరించి ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో శాంతి బద్రతల సమస్య రేకెత్తే విధంగా ప్రవర్తించిన అధికారులను శాసనసభ్యులు మందలించాల్సి ఉంది. అలా కాకుండా రాజకీయ దురుద్దేశంతో తానే అధికారులను ఆదేశించి ఉంటే ఆయన స్వగ్రామమైన తుమ్మలగుంట లో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఏ ఒక్క పార్టీకి చెందిన వాడు కాదని అన్ని పార్టీలు ప్రజలందరికీ చెందిన వాడని అక్కడ ఏ కార్యక్రమం జరిగినా రాజకీయ లబ్ధి కోసం చంద్రగిరి నుండి తిరుపతి వరకు ఆయన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటం ఎంతవరకు సబబు అని తెదేపా నాయకులు ఆరోపించారు. సున్నితమైన ఇలాంటి విషయాలలో అధికారులు ఆచీతూచి అడిగేసి అప్రమత్తంగా వ్యవహరించి శాంతిభద్రలను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ వ్యవహారంలో ఒకవేళ చెవిరెడ్డి ప్రమేయం ఉంటే శాసనసభ్యులుగా తాను, మండల అభివృద్ధి అధికారిగా ఎంపీడీవో స్థానిక పోలీసులు పక్కకు ఉండగా క్షేత్రస్థాయిలో అడ్డుకొని ఫ్లెక్సీలను తొలగించటానికి తన సిబ్బందితో వెళ్ళిన పంచాయతీ ఈవో ఈ సంఘటనలో బలి పశువు అయ్యారు. విషయం తెలిసి చంద్రగిరికి విచ్చేసిన ఎంపీడీవో బాలజినాయక్ పరిస్థితులను సమీక్షించారు. టిడిపి నాయకులను కార్యాలయానికి రమ్మని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తాను తొలగించ మనలేదని శాంతి భద్రతలు దృశ్యా తానే ఏ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ఉన్నా తొలగించమని తెలిపానని తెలిపారు. తర్వాత ఎవరితోనో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని చక్కబెట్టడంతో వివాదం సద్దుమణిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌష్ బాషా, చంద్రగిరి మండల యువత అధ్యక్షులు రాజుల గారి వినోద్ రెడ్డి, నాయకులు రాజులు గారి అఖిల్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, యువ నాయకులు ఉన్నారు.

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం

పండి లోకం సుభిక్షంగా వుంటుందని తెలిపారు. ఇప్పటి వరకు దాతలు రూ.250 కోట్లకు పైగా "ఎస్వీ గో సంరక్షణట్రస్టు" కు విరాళాలు అందించినట్లు వివరించారు. అంతకుముందు ఛైర్మన్ గోశాలలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గౌరిపూజ, తులసిపూజలో పాల్గొన్నారు.అటుతర్వాత గజరాజులు, అశ్వాలు, వృషభాలు, గోవులకు పూజలు చేసి కర్పూర హారతులు సమర్పించి, వాటికి దాణా అందించారు.ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన భజనలు, కోలాటాలు, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు, పురప్రజలను ఆకట్టుకున్నాయి. ఎస్వీ గోశాల సంచాలకులు డాక్టర్ హరనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ గోసంరక్షణ ట్రస్టు సభ్యులు, ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ రాం సునీల్ రెడ్డి , శ్రీధర్, ఎవీ బీసీ సిఈవో శ్రీ షణ్ముఖ కుమార్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు, ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుంగనూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి

అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. సిఎం శ్రీ వైఎస్ జగన్ విద్యార్థులకు కావాల్సిన బ్యాగ్, యూనిఫాం, షూస్ ఇలా అన్ని అందిస్తున్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో విద్యార్థులకు ఏ రోజు ఏం భోజనం పెట్టాలి అని మెనూ సిద్దం చేశారు.ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధి పై దృష్టి సారించారు.ఇంగ్లీష్ మీడియం ను వ్యతిరేకించిన వారు వారి పిల్లల్ని మాత్రం ఇంగ్లీష్ మీడియం లో చదివిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడుతున్నారు.భవిష్యత్తు లో ఇతర దేశాల్లో విద్యాభ్యాసం కోసం ఇబ్బంది లేకుండా టోఫెల్ ను సిఎం శ్రీ వైఎస్ జగన్ టోఫెల్ ను ప్రారంభించనున్నారు.సాధారణంగా ఓట్లు ఉన్న వారికే అన్ని పథకాలు అందుతాయి... ఆ సంస్కృతిని వీడి విద్యార్థుల భవిషత్తు గురించి అలోచించి పథకాలు తెచ్చిన గొప్ప నేత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు.విద్యార్థులు కాస్టపడి చదివి, తల్లిదండ్రులకు, స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలి

## అతడే ఓ సైన్యం





తెలుగుదేశం పార్టీని అగ్రస్థానంలో నిలిపారు. అప్పటి వరకు తమకు ఎదురులే దనుకున్న అధికార పార్టీ నేతలకు గుండెల్లో గుబులు పుట్టించారు. అదే జిజేఎం రాజకీయ వ్యూహం, సేవా కార్యక్రమాలలో తనది ఓ ప్రత్యేక శైలి గురజాల జగన్మోహన్ తన జి జే యం చారిటుబల్ ట్రస్ట్ ద్వారా నియోజవర్గంలో గుడులు, గోపురాలు, మసీదులు, చర్చిలకు విరాళాలు అందించారు. క్రిస్మస్ పురస్కరించుకొని చర్చఫాదర్లు నూతన వస్త్రాలతో పాటు ఆర్థిక సాయం అందించారు. యువతకు క్రీడల్లో పొత్సహించేలా క్రీడా సమాగ్రిని అందిస్తున్నారు. సాయం కోసం తనగడప తొక్కిన వారికి లేదనకుండా సాయం చేయడం గురజాల నైజం. పార్టీ ముఖ్య నేతలతో పాటు ప్రజా సంఘాల నేతలను తాను చేసే సేవా కార్యక్రమాల్లో భాగస్వామం చేస్తున్నారు. వీధుల్లో వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు, పానిపూరి బండ్లు పంపిణీ చేయడంతో పాటు వ్యాపారాన్ని ప్రారంభించేందుకు ఆర్టియ సాయం అందించారు. ఇలా చిత్తూరు నగర పరిధిలో వందకు పైగా తోపుడు బండ్లు, పానీపూరి బండ్లు పేదలకు అందించారు. అక్రమ కేసులో జైల్లో ఉన్న చంద్రబాబు బయటకు రావాలంటూ తొమ్మిది రోజుల పాటు చండీయాగం నిర్వహించారు. దీపావళి సందర్భంగా పేదలకు టపాకాయాలు, స్వీట్స్ పంపిణి చేశారు. చిత్తూరులో నూతనంగా నిర్మిస్తున్న కైలాసదామం అత్యాధునిక బర్నింగ్ యంత్రం కొనుగోలుకు రూ.40లక్షలు విరాళం అందజేశారు. ఇలా ఒక్కటేమిటి చిత్తూరు నియోజవర్గంలో జిజేఎం ట్రస్ట్ ద్వారా జగన్మోహన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు హౌరైతిస్తున్నాయి. తెలుగువారి పెద్ద పండుగను పురస్కరించుకొని నియోజవర్గం ప్రజలకు జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యాబై వేల మందికి నిత్యవసరాలు అందించారు.

వార్డు లోని పేదలు సంక్రాంతి పండుగ సంతోషాలతో జరుపుకొనేలా తన సాయంగా నిత్యవసర వస్తులు పంపిణి చేస్తున్నట్లు నిరా డబంరంగా ప్రకటించారు. తెలుగుదేశం కార్యకర్తలు, జీజేఎం అభిమానులు నుండి చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో వార్డుల వారిగా నిత్యవసర వస్తులు పంపిణీకి శ్రీకారం చుట్టారు. పార్టీ అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ విజయం కోసం పని చేస్తున్నానని నియోజకవర్గం లో పార్టీ టికెట్ ఎవ్వరికి ఇచ్చినా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు విజయం కోసం సాయశక్తులు పని చేస్తానని గురజాల జగన్మోహన్ జనంలో తనకంటు ఓ గుర్తింపు తెచ్చుకున్నారు.

**గురజాల జగన్మోహన్ మనోగతం**

రాష్ట్రం బాగుపడాలంటే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలనే తన ఆంక్ష అంటూ అందుకొసమే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు గురజాల జగన్మోహన్.

## కాణిపాకం గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓలు ఎస్వీ క్రిష్ణా రెడ్డి,హరిమాధవరెడ్డి, అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెడపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ ఎఈఓలు చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్, కాణిపాకం ఎస్ ఐ శ్రీనివాసులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డ పాల నంతా...?

**- చీకటి జీవోలు.....! కక్ష సాదింపులే...? సిఐటియు, సిపిఎం..!**

**- అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం**

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రప్రభుత్వా నికివచ్చే ఎన్నికల్లో గుణ పాఠం చెబుతారని సీపీఎం పార్టీ సత్యవేడు నియోజక వర్గ ఇన్ఛార్జ్ దాసరి జనార్ధన్ హెచ్చరించారు. 36రోజులుగా అంగన్వాడీ లు సమ్మె చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వానికి సంక్రాంతి పండుగ సంబరాలకు కోట్లు రూ పాయలనుకర్చుచే సె అదికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. 5సం వత్సరాలకు ఒకసారి మాత్రమే వేతనాలు పెంచుతాము అనే ప్రభుత్వం నిత్యావసర వస్తువులధరలను మాత్రం ఎప్పుడు పడితే అప్పుడు అప్పుడు పెంచుథున్నారని విమర్శించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా సమ్మెను కొనసాగిస్తూ పండుగలను సైతం నిరసన చేస్తున్న టెంట్ వద్దని జరుపుకున్నారు ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టి సమస్యలు పరిష్కరించాలని దేవునికి మొక్కుకున్నారు. ఉత్సాహంగా పండగలు ఇండ్ల వద్ద జరుపుకోవాల్సిన అంగన్వాడీలు ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్న తీరును తూర్పారబడుతూ వారి యొక్క అనాలోచిత నిర్ణయాలను ఖండిస్తూ పండగలను సైతం జరుపుకుంటున్నారని జనార్ధన్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు ముగ్గురు పోటీలు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి



బహుమతులను కూడా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురం నాగరాజు పిచ్చాటూరు మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి నాగలాపురం మండల కార్యదర్శి మురుగేష్ కెవిపిఎస్ మండల కార్యదర్శి మురుగన్ అంగన్వాడీ యూనియన్ నాయకులు ఇంద్రాణి రాజేశ్వరి కృష్ణవేణి పద్మ శ్రీవాణి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం చంద్రగిరి నియోజకవర్గం నందు గల నారావారిపల్లి నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును , జాతీయ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చిత్తూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ స్థితిగతులను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అని జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

**- తెలుగుదేశం నేత బొల్లినేని జగన్నాథం నాయుడు**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వెలంపాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నేత బొల్లినేని జగన్నాథం నాయుడు హాజరయ్యారు, ఈ టోర్నమెంట్లో 17 జట్లు తలపడగ. ఫైనల్ జట్లు. వెలంపాడు, కోట గ్రామం ఫైనల్స్ చేరుకున్నాయి. వెలంపాడు జట్టు హోర హోరీగా పోరాడి విజేతగా నిలిచి 11000 విజేతగా ట్రోఫీ అందుకున్నారు. 2వ స్థానంలో నిలిచిన కోట జట్టు 5500 భాహుమతిగా అందుకున్నారు, టోర్నమెంట్ విజయవంతంగా నిర్యహించిన నిర్వాహకులకు వెలంపాడు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొల్లినేని జగన్నాథం నాయుడు, అబ్బూరి పుల్లయ్య, నాయుడు, చంద్ర వరప్రసాద్, వెలంపాడు యువత పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ ధర్మదయా శాఖ,రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి వేడుకలో భాగంగా సోమవారం మన సంస్కృతి-మన పండుగ వేడుకలు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ అలయమైన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర స్వామి వారి ఆలయం నందు ఉన్న సూర్య భగవానుడు కి ప్రత్యేక పూజలు, అభిషేకం, సూర్య ఆదరణ, నిర్వహించారు.అలాగే శ్రీ వరదరాజులు స్వామి వారి ఆలయ ముందు భాగంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో పొంగల్ వంటి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఎఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి ఆలయ సూపర్ డెంట్లు వాసు, కోదండపాణి, ఉప ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్, అర్చకులు,వేదపండితులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కనుమ పండుగ, సిఎల్ఎన్ పల్లిలో ధర్మారాజుల తిరునాళ్ళు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలం లోని చావాలి లింగమనాయుడుపల్లిలో కనుమ పండగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ప్రతీయేటా జరిపే విధంగా స్థానిక ఆలయ ధర్మరాజుల తిరునాళ్ళను ఘనంగా నిర్వహించారు,శ్రీకృష్ణ,ద్రౌపది,ధర్మరాజు భీమండు,అర్జునుడు,నకుల-సహదేవలకు,పోతురాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మరాజు మినహా మిగిలిన ఉత్సవమూర్తులు ఊరేగింపుగా గ్రామంలో విహరించారు.గ్రామ ప్రజలు హరతులు పట్టారు. తమ మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,,యన్నం విజయ్ భాస్కర్,ఎంపీటీసీ యన్నం ఉషారాణి-రాజేంద్ర ప్రసాద్,సర్పంచ్ దుడ్డు వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.మండలంలో పశువుల పండుగను పలు గ్రామాల్లో డొడ్లు వేసి,పాల పొంగలి పెట్టి, పచ్చా పొంగలి-పాలపొంగలి అంటూ పోలేరమ్మకు,గంగమ్మకు నైవేధ్యాలు సమర్పించడం ఆనవాయితీ.పశువులకు అలంకరించి పూజలు నిర్వహించారు.

## మకర సంక్రాంతిని సందర్భంగా లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా సూర్యనారాయణ హెూమం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు - భక్తులకు తీర్ధ ప్రసాదం,అన్నదానం**
**- భక్తులకు అందించిన అయోధ్య శ్రీరాముని అక్షింతలు**

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:

వరదయ్యపాలెం,గోవర్ధనపురంలోని సంక్రాంతి సందర్భంగా లోకా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సూర్యనారాయణ హెూమం వైభవంగా నిర్వహించారు.హెూమంలో పాల్గొనడానికి విచ్చేసిన వారికి తిలకధారణ,కంకణ ధారణ, శ్రీమూర్తి,మూలమంత్రం తెలిపే కార్డులను అందజేశారు.తిరుపతికి చెందిన ఋత్వికులు వేద మంత్రోచ్చారణతో పాటుగా ,హెూమం జరిపే సమయంలో ప్రతి క్రియను సామాన్యులకు సైతం అర్థం అయ్యేలా హెూమం ప్రాముఖ్యతను,సంక్రాతి విశిష్టతను తెలియజెప్పారు.పుణ్యాఃవచనం,గణపతి పూజ,విశ్వక్సెన పూజ,నవగ్రహ పూజ,సూర్యనారాయణహెూమం చేపట్టి,భక్తులు తీసుకువచ్చిన పూర్ణహుతిని హెూమంలో సమర్పించారు.అనంతరం రుత్వికులు భక్తులకు వేదాశీర్వారచనం అందించారు.తీర్ధ ప్రసాదాలుతో పాటుగా,అయోధ్య శ్రీరాముని అక్షింతలు అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు,లోకా ఫౌండేషన్ ప్రతినిధులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.గంగిరెద్దులతో పాటు,పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బొమ్మలు కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారులుచే అత్యంత ఉత్సాహ భరితంగా కోలాటం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ హెూమం లో పాల్గొన్న లోకా ఫౌండేషన్ ప్రతినిధులు ఆచార్య ఆనందగిరిజి,లోకేష్ జి,సునీల్ జి, లక్ష్మి జి, బొప్పన రమేష్ బాబు,పుర ప్రముఖులు బొప్పన తిలక్ బాబు,దామోదర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి,చంద్రారెడ్డి,విక్రమార్కరెడ్డి,దీప నరేంద్ర,జ్యోతి,దుడ్డు వేణుగోపాల్,కుందాం వెంకటేశ్వర్లు,కే వెంకటయ్య( చిన్న),పోలయ్య,సుబ్రహ్మణ్యం,సుందర్ రెడ్డి,హరిగోపాల్ రెడ్డి,నాగభూషణం నాయుడు,వేలూరు పురుషోత్తం,శిరీష్ బాబు,దొడ్డి ముని కృష్ణయ్య, బొప్పన మోహన్ బాబు,ఉమ్మిటి శ్రీనివాసులు,గుత్తి త్యాగరాజు,తదితరులు పాల్గొన్నారు.హెూమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు,సాంస్కృతిక విభాగంకు,మీడియా మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా లోకా ఫౌండేషన్ నుండి ధన్యవాదములు తెలిపారు.



## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు, మేజర్ న్యూస్:**
కుటుంబ సమస్యలతో ఓ యువకుడు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన సోమవారం రాత్రి పుంగనూరు పట్టణంలో జరిగింది. ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు మంగళవారం తెలిపిన కథనం మేరకు పుంగనూరు పట్టణంలోని కొత్త ఇండ్లు నివాసం ఉంటున్న బర్కత్ అలీ (32) కుటుంబ సమస్యలతో మనస్థాపన చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబీకులు గమనించి 108 లో మదనపల్లికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అంజిబాబు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు మండల వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సదుం కోట మలై స్వామి ఆలయంలో ఆయనను కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల రాజకీయ పరిస్థితులపై ఇరువురు విశ్లేషించినట్లు కూరపర్తి అంజిబాబు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కే కళ్యాణ్ భరత్. చౌడేపల్లి యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య ,సోషల్ మీడియా కన్వీనర్ జయచంద్ర, బ్యాంకు రెడ్డెప్ప, కూరపర్తి శ్రీనివాసులు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఆకాశాన్నంటాయి భోగిమంటల వెచ్చదనంతో మొదలైన సంక్రాంతి సంబరాలు కనుముతో ముగిశాయి. మండల వ్యాప్తంగా మూడు రోజులపాటు సంబరాల్లో ప్రజలు మునిగి తేలారు. పొట్టకూటికోసం పొరుగు ప్రాంతాలకు వెళ్లిన వచ్చిన వారితో గ్రామాలన్నీ నిండుగా కనిపించాయి. మహిళలు రాత్రంతా ఇళ్ల ముందు ముగ్గులు వేస్తూ బిజీగా కనిపించారు. తమ సంసార సాగరాన్ని పాడి పరిశ్రమతో ఆదుకుంటున్న పశు వులను అందంగా అలంకరించి గ్రామాల్లో రైతులు ఊరేగించారు. సంక్రాంతిని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో నూ గ్రామ దేవతలకు పూజలు చేశారు అదేవిధంగా స్థానిక మృత్యుంజయస్వర స్వామి ఆలయం కమలాంజనేయ స్వామి ఆలయం లద్దిగాం నీలకంఠేశ్వరాలయం పుదిపట్ల పంచలింగాల స్వామి ఆలయం మండలంలోని ఆలయాలు భక్తులతో నిండిపోయాయి.







# నాసిన్ ప్రారంభోత్సవ దృశ్య మాలిక

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రంలో కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ జాతీయ అకాడమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని తిలకించారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్, పరోక్ష పన్నులు)లోని 74వ, 75వ బ్యాచ్‌లకు చెందిన ఆఫీసర్ ట్రైనీలతో పాటు భూటాన్ రాయల్ సివిల్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలతో కూడా ప్రధాన మంత్రి ఇంటరాక్ట్ అయ్యారు.































# అంబేద్కర్ విగ్రహాల సాక్షిగా ఆక్రమణలు

**ఉన్నతాధికారులు పట్టించుకోవాలి**
**రాజకీయ ముసుగులో సెటిల్ మెంట్ భూముల కబ్జా**
**దళిత నేతలు, రాజకీయ నాయకుల పేర్లు చెప్పి**
**పేట్రేగిపోతున్న మోసగాళ్లు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:**
అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులను కల్పిస్తే... అదే అంబేద్కర్ ను అడ్డం పెట్టుకొని కొందరు కేటుగాళ్లు భూ ఆక్రమణలకు తెగబడుతున్నారు. కన్నేసిన స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలను, అధికారులను బయపెడుతూ వారు అనుకున్న కార్యాలను చక్కబెట్టుకుంటున్నారు. ఇదంతా తెలిసినా అధికారుకారులు గాని, ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు వాడుకొంటున్న వారు కూడా స్పందించక పోవడంతో కోట్లు విలువ చేసే భూములు హాంఫట్ అనిపిస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే ఆ భూముల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఆ భూములను కొట్టేసేందుకు పక్కాగా స్కెచ్ వేస్తున్నారు. పనిలో పనిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన దళిత నాయకులను, రాజకీయ నేతల పేర్లనూ వాడుకుంటున్నారు. వివరాల్లోకెలితే తిరుపతి అర్బన్ భూములను పట్టుకొని తిరుపతి రూరల్ కాలువ పోరంబోకు, గవర్నమెంట్ భూములనీ రాజకీయ పెద్దల పేర్లు వాడుకొని, మీడియా వారికి తప్పుడు సమాచారాలు అందించి వార్తల్లో నిలవాలనే పిచ్చి ఆలోచనలు కలిగి రాత్రికి రాత్రే ప్రైవేటు భూములలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పెట్టీ భూములకు సంబంధించిన వారిని భయపెడుతూ భూములను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు. నిత్యం తమ స్వార్థ ప్రయోజనాల కోసం కడుపు నింపుకోడానికి అమాయక ప్రజలను బెదిరించి భయపెడుతూ వాడుకుంటున్నారు శానప్పా కాలనీకి చెందిన వారిగా చెప్పబడే వెంకటేష్, శంకర్, శివ, మోహన్, నాని అనే ఘరానా మోసగాళ్లు. కొట్టేసిన స్థలాన్ని అక్రమంగా అమాయక ప్రజలకు విక్రయించి సొమ్ము చేసుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు.
అలానే పోలీసు, రెవెన్యూ అధికారులను సైతం దళిత కులం కార్డు అడ్డు పెట్టుకొని బెదిరిస్తున్నారు. సమాజంలో ఇలాంటి వారు దైవ సామానులు అయిన అంబేద్కర్ విగ్రహాలను భూ ఆక్రమణలకు (కబ్జాలకు) వాడుకుంటున్నారని రజినీకాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న బొజ్జల రిషిత రెడ్డి

**- గౌరమ్మ నృత్యంతో అలరించిన రిషితా రెడ్డి**



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట పట్టణంలో టీడీపి నాయకులు, శివయ్య నాయడు కుటుంబ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పాల్గొన్న శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి.స్థానిక మహిళలందరూ రిషిత రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరమ్మ పూజ వేడుకలలో పాల్గొని మహిళలతో పాటు నృత్యం చేసి కోలాహలం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని కోరారు. ఈ సంబరాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందంటూ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా,క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, సిటీ సుబ్రహ్మణ్యం, రవి, కన్నా రెడ్డి, శివయ్య, హేమ, బుజ్జి వంశీ, కృష్ణమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా అఖిలపక్షం ఏర్పాటు

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



8 పదులు దాటిన కురువృద్ధులైన రుద్రరాజు సంపూర్ణమ్మ, దొమ్మరాజు లక్ష్మమ్మ లు 1981లో అక్కారం పల్లి లెక్క దాఖలా సర్వే నంబర్ 11/2%ఎ%2లో 25 సెంట్లు భూమిని రిజిస్టర్ చేసుకుని తమ స్వాధీనంలో ఉంచుకున్న అత్యంత విలువైన ఈ ఖాళీ స్థలంపై భూకబ్జాదారులు కన్నేసి అక్రమంగా దౌర్జన్యంగా క్రిస్టియన్ లను అడ్డుపెట్టుకుని అలిపిరి పోలీసుల అండదండలతో అక్రమంగా ప్రవేశించి వివాదాలకు తావిస్తున్నారు. ఈ నేపద్యంలో వారికి అండగా గతంలో క్షత్రియ సోదరీమణులు ప్రెస్ మీట్ పెట్టి చేదోడుగా నిలిచారు. అయినా దురాక్రమదారులు దౌర్జన్యంగా రాత్రి సమయాల్లో నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న జనసేన సీనియర్ నాయకులు కిరణ్ రాయల్ నేతృత్వంలో శనివారం సంఘటన స్థలానికి చేరి ప్రెస్ మీట్ పెట్టి ఆ కురువృద్ధులకు అండగా ఉంటామని అవసరమైతే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్బన్ ఎమ్మార్వో అలిపిరి సీఐతో చరవాణి ద్వారా సంప్రదించి వివరాలు వెల్లడించినప్పటికీ శనివారం రాత్రి దురాక్రమణదారులు నిర్మాణం చేపట్టారు. దీంతో వృద్ధులకు అండగా అఖిలపక్షం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ మేరకు అఖిలపక్ష కమిటీలో గుంటమడుగు వసంత, ఉప్పలపాటి సంధ్యారాణి (టిడిపి) ఆర్ శ్రీదేవి (వైకాపా) ప్రశాంతి (బిజెపి) మురళిమ్మ (విశ్వహిందూ పరిషత్) స్థానిక కార్పొరేటర్ బోకం అనిల్ కుమార్ (వైకాపా) కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ నరసింహ యాదవ్ (తేదేపా), నవీన్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్) ముని సుబ్రమణ్యం (%ంఎం%), పోనగంటి భాస్కర్ (బీజేపీ), కిరణ్ రాయల్, గుట్ట నాగరాజు రాయల్ (జనసేన) నాగరాజు, సుబ్రహ్మణ్యం (సిపిఎం) జనార్ధన్ (సిపిఐ) సీనియర్ జర్నలిస్ట్ లు వాసు, సుకుమార్ రాజు, మరియు లోకనాదమ్, రజనీ(జై భారత్)తదితరులు ఉంటారు. వీరి ఆధ్వర్యంలో సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు. అలిపిరి పోలీసుల అండదండలతో కబ్జాదారులు రెచ్చిపోతున్నట్లు, ఇందుకు వైకాపా నాయకులు సహకారాలు అందిస్తున్నట్లు, హక్కు దారులపైనే అట్రాసిటీ కేసులు పెట్టాలని ఉన్నట్లు తెలుస్తోందని నాగరాజు రాయల్ తెలిపారు.

### శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్లు ఎదురు సేవలో

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే , తిరుపతి పార్లమెంటు సభ్యులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గిరి ప్రదక్షిణలో భాగంగా సాయంత్రం ఎదురు సేవ మండపం వద్ద స్వామి అమ్మవార్లుకు హారతులు ఇచ్చిన తదుపరి ఎదురు సేవకు వచ్చిన భక్తులతో గణనీయంగా శ్రీ స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ ఉత్సవం వైభవంగా జరిగింది,
ఈ కార్యక్రమంనకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి, ఆలయ కార్యనిర్వహణ అధికారి కె ఎస్ రామారావు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.



# చిలకయ్య 22వ వర్ధంతి సందర్భంగా అన్నదానం వస్త్ర దానం

**తిరుపతి, మేజర్ న్యూస్ :**
శ్రీ వెంకట పద్మావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తూరు వినాయక నగర్ గ్రామం నందు మంగళవారం చిలకయ్య 22వ వర్ధంతి సందర్భంగా వస్త్ర దానం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శ్రీ వెంకట పద్మావతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నందిపాటి చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి, ప్రజలకు తన తండ్రిజ్ఞాపకార్థంగా అన్నదానం తో పాటు వస్తాను చేయడం జరిగిందని వివరించారు. సంపాదనలో ఎంతో కొంత సేవా కార్యక్రమంలో చేయడంలో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదన్నారు. తన తండ్రి వర్ధంతి సందర్భంగా తాను నిరుపేదలకు ఇలాంటి సేవ చేయడం తనకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా ఆరి మాని గంగమ్మ సంక్రాంతి ఉత్సవాలు

**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ పురం మండలం ఆరి మాని గంగమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు భక్తులు ట్రాక్టర్లు లారీలు వివిధ వాహనాల్లో వచ్చి అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారిని దర్శించుకున్నారు అలాగే అమ్మవారు భక్తితో కొలిచిన వారికి కొంగు బంగారం ఇచ్చే వరాల తల్లి అని భక్తులు వారి కోరికలు తీరినప్పుడు అమ్మవారికి పొట్టేళ్లను జంతు బలిగా ఇస్తారు



అమ్మవారిని దర్శించుకోవడానికి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్



చైర్మన్ విజయానంద రెడ్డి, ఆలయ ఈవో తిమ్మారెడ్డి ఆలయ చైర్మన్ లింగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగలో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలో 36వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మె సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందోత్సాహాలతో కొనసాగించాల్సిన ఉత్సవాలను అసంపూర్తిగా సొంత గ్రామాలలో జరుపుకుంటున్న ఉత్సవాలలో భాగస్తులై, సమ్మెకు ప్రాధాన్యత ఇస్తూ కోటి సంతకాలతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని గ్రామాలలో జరుగుతున్న ఉత్సవాలలో భాగస్వాములైన అంగన్వాడి ఉద్యోగులే, ముగ్గులు పోటీలు జరుపుకుంటున్న అంగన్వాడీ ఉద్యోగులే సంతకాల సేకరణకు మొగ్గు చూపుతున్నారు అంగన్వాడీ ఉద్యోగుల పోరాటపట్టిమను స్వాగతిస్తూ వారి కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని అంగన్వాడీల న్యాయమైన కోరికలకు హర్షం వ్యక్తం చేస్తున్న పలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ ఇంట్లో పుంగనూరు ఆవుల సందడి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**
సంక్రాంతి సందర్భంగా ప్రధాని మోదీ సోమవారం ఆవులకు మేత తినిపించిన విషయం తెలిసిందే సంబంధిత గోవులు మన చిత్తూరు జిల్లా పుంగనూరు జాతివి కావడం విశేషం. ఇతర ఆవులతో పోలిస్తే ఇవి కాస్త పొట్టిగా ఉంటాయి. తక్కువ మేతతో సులభంగ జీర్ణమయ్యే పాలను ఇస్తాయి. ఔషధ గుణాలతో కూడిన ఈ పాలలో ఆరు నుంచి ఎనిమిది శాతం వెన్న వస్తుంది. సాధారణంగా ఆవు పాలల్లో 3.5 శాతం మాత్రమే వెన్న ఉంటుంది ఈ ఆవుకు మాత్రం పేడ కిలో ఐదు రూపాయలు చొప్పున విక్రయిస్తుంటారు.

## మాజీ సర్పంచ్ తండ్రి అనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**



కార్వేటి నగరం మండలం కేశవకుప్పం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోపాల్ రాజు తండ్రి, సుబ్బరాజు ఆరోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిరం ఒక చరిత్ర

**- ఎంబియు ఛాన్సలర్ మోహన్ బాబు**

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:
అయోధ్యలో రామమందిరం నిర్మాణం కావడం ఒక చరిత్ర అని, అయోధ్య రామమందిరంకు తనకు అహ్వానం వచ్చిందని ఎంబీయూ ఛాన్సురల్ డాక్టర్ మంచు మోహన్ బాబు తెలిపారు. టీటీడీ సహకారంతో, రామచంద్ర పుష్కరిణి వద్ద శ్రీహనుమద్ దీక్షా పీఠం కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంకు మంచు మోహన్ బాబు హాజరై శ్రీసీతారాములు, శ్రీ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం ప్రారంభం నేపథ్యంలో కోటి హనుమాన్ చాలీసా తిరుపతిలో జరగడం మన అదృష్టమన్నారు. ఈ రోజు నేను ఏమి మాట్లాడినా అతిశయోక్తి కాదన్నారు. మోదీ లేకపోతే ఈ పరిస్థితులు లేవన్నారు. కులాలు అనేవి లేవని, తెలిసో తెలియకో కొందరు అజ్ఞానాలు కులాల



గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అయితే మోదీ ఒక్కరే అందరూ కలిసుండాలని చెబుతున్నారని తెలిపారు. ఎల్లప్పుడూ ఆయనే మనకు ప్రధానిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. మోదీ ప్రధాని కాక ముందే ఆయనను నేను ఫ్యామిలీతో కలిశానని గుర్తు చేశారు. మోదీ రెండు సార్లు విజమయం సాధించారని, మళ్లీ విజయం సాధించబోతున్నారన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేత ఎసీ హీరోస్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా ఎసే హీరోస్ టీం నిలిచి ట్రోఫీ గెలుచుకుంది. సంక్రాంతిని పురస్కరించుకొని వాయుపుత్ర ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో విన్నర్ ఎస్ హీరోస్ టీం, రన్నర్గా కిషోర్ టీం నిలిచింది. పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన తిరుపతి ఒలపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, భీమాస్ హెూటల్ అధినేత అశోక్ కాసారం హరీష్లు హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. వాయుపుత్ర ఆర్ట్స్ అధినేత బి.సోమసుందరం, క్రీడాకారులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతలను పాటించండి: సిఐ

**పుంగనూరు, మేజర్ న్యూస్:**



ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ రాఘవరెడ్డి మంగళవారం ఆర్టీసీ డిపోలో మేనేజర్ సుందరయ్య ఆర్టీసీ మజ్దూర్ సంఘ అధ్యక్షుడు జయరాం రెడ్డితో కలిసి రోడ్డు భద్రత మహెూత్సవాలను నిర్వహించారు. వేగంగా నడపడం, ఓవర్ టేక్ చేయడం ప్రమాదకరమన్నారు. అలాగే ప్రయాణికులు ఎక్కే సమయంలో, దిగే సమయంలో బండిని పూర్తిగా ఆపివేసి ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వరాదన్నారు. లైసెన్సులు, తగిన రికార్డులు ఉన్న వాహనాలను మాత్రమే కొనుగోలు చేయాలని అలాంటి వాటినే రహదారులలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు.

## ఈనెల 21న బ్రాహ్మణ సంఘ సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ బ్రాహ్మణ కుటుంబ సభ్యుల సమావేశం ఈనెల 21నూరులో పుంగనూరులో నిర్వహించనున్నారు. మంగళవారం శ్రీ గాయత్రీ మాత తాలూకా బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు కరపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి లు బ్రాహ్మణ సంఘానికి 25 సెంట్లు భూమిని కేటాయించారని ఇందులో కమ్యూనిటీ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సభ్యుల సమావేశానికి హాజరుకావాలని ప్రకటనలో కోరారు.

## పండుగ వేళ ఆత్మీయ అనుబంధం

**చౌడేపల్లి(మేజర్ న్యూస్):**



ప్రముఖ సినీనటుడు ,మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ యం.మోహన్ బాబు పై గల తమ అభిమానాన్ని చాటుకుంటూ చౌడేపల్లి మండలం,పరికి దొనకు చెందిన తాతయ్య ఆత్మీయంగా ప్రతి యేడు సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకొని కలవడం చేస్తుంటాడు. ఈ క్రమం లో నేడు చిత్తూరు జిల్లా లో నాల్గవ పుణ్యక్షేత్రం , శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ చిత్రపటం తో పాటుగా తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయనతో పాటుగా పరికిదొన సుబ్రమణ్యం కూడా డాక్టర్.యం.మోహన్ బాబును కలసి సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీమూలస్థానమ్మ వైభవంగా రథోత్సవం

**: పరవశించిన భక్త జనం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థానమ్మ సంక్రాంతి ఉత్సవాలు అందర్భంగా మంగళవారం ఉదయం రథంపై విచారించారు. ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అర్చన అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి ఉత్సవ



విగ్రహాన్ని ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించారు. చంద్రగిరి పురవీధులలో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మ వారు రథంపై పురవీధుల్లో విహరింప చేశారు. రధాన్ని పలువురు గ్రామస్తులు, ఓం శక్తి భక్తులు, ఓం శక్తి నామస్మరణల మధ్య లాగారు. పట్టణ ప్రజలు అమ్మవారికి కర్పూరనీరాజనాలు సమర్పించారు. మంగళవారం రాత్రి అమ్మవారు భూత వాహనంపై భక్తులకు అభయం ఇచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం మంగళవారం రాత్రి అమ్మవారు సింహాసనంపై చంద్రగిరి వీధుల్లో ఊరే గారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో తిమ్మారెడ్డి, కమిటి సభ్యులు కోలా మల్లికార్జున, విజయకుమారి, సుభాషిని, మాధవి, వేమారెడ్డి, శిరీష్ కుమార్, మదన్ మోహన్ రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీకి నివాళులు అర్పించిన టీడీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి

**ఐరాల, మేజర్ న్యూస్:**



పూతలపట్టు మండలపరిధిలోని నాగిరెడ్డిపల్లెనందు అకస్మాత్తుగా మృతి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి గోపినాథ్ అంతిమా యాత్రలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ ముఖ్య అతిథిలు గా పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన నాగిరెడ్డిపల్లెలోని గోపీనాథ్ ఇంటి వద్దకు చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులకు మేమున్నాం అంటూ భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీకి గోపీనాథ్ అందించిన సేవలు మారువలెవని అని మురళీమోహన్ గుర్తు చేసుకున్నారు. డాక్టర్ మురళీమోహన్‌కు కుడి భుజంగా ఉంటూ పార్టీలో అన్ని సహాయ సహకారాలు, సలహాలు, సూచనలు అందించే గొప్ప వ్యక్తిని కోల్పోవడం భాధాకరంమని కంటి తడిపెట్టారు. అనంతరం గోపీనాథ్ భౌతికఖాయంపై తెలుగుదేశం జెండా కప్పి గౌరవ వందనం చేశారు. గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని గోఫి నాథ్ బౌతకాయాన్ని డాక్టర్ కలికిరి మురళీమోహన్ మోశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్, రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజు నాయుడు, పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఇందిరా, యూనిట్ ఇంఛార్జ్ చిరంజీవి, జనార్ధన్ నాయుడు, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి గురుస్వామి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు హిమగిరినాయుడు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఏరియా ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లను నియమిస్తాం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** స్థానిక ఏరియా ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లను, సిబ్బందిని త్వరలో నియమించి 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ కమిషనర్ సరళమ్మ తెలిపారు. సోమవారం ఆమే డిసిహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో మాట్లాడారు. అలాగే ఆసుపత్రి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్ చర్చించారు. ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో అవసరమైన డాక్టర్లను, సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో సేవలు సంతృప్తికరంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈమె వెంట డాక్టర్లు, నర్సులు పాల్గొన్నారు.

# ఘనంగా చిల్లీస్ రెస్టారెంట్ సంక్రాంతి సంబరాలు



**తిరుపతి కార్పొరేషన్. మేజర్‌న్యూస్:** ఎయిర్ బైపాస్ రోడ్డు లోని చిల్లీస్ రెస్టారెంట్స్ అండ్ హెూటల్స్, రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు చిల్లీస్ అంజి ఆధ్వర్యంలో మంగళవారం వేడుకగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు హాజరైన 200 మంది మహిళలు పాల్గొని అద్భుతరీతిలో రంగవలికలు తీర్చిదిద్దారు. ఇందులో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10వేలు, రూ.8వేలు, రూ.7వేలు విలువ చేసే ట్రావెల్ బ్యాగ్, బ్లెండర్, ఫ్లాస్క్, హాట్ బాక్స్, కత్రి, బ్రాండెడ్ హ్యాండ్ బ్యాగ్లు అందజేశారు. 4 నుంచి 10వ స్థానం పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.1500లు విలువ చేసే డిజిటల అలారం, బ్లూటూత్ స్పీకర్స్ ను చిల్లీస్ అంజి చేతుల మీదుగా అందజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలకు వారితో పాటు వచ్చిన పిల్లలకు కుటుంబ సభ్యులకు సుమారు 200మందికి చికెన్ బిర్యానీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు అంజి మాట్లాడుతూ ప్రతి ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు తన వంతు ప్రోత్సాహం అందించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మొదటి పది బహుమతులు పొందిన మునికుమారి, నందిని, సిసిరా, నీలామని, సాయిప్రసన్న, తనుశ్రీ, స్వాతి, భువన, నాగవర్ధని, వెంకటేశ్వరమ్మలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ రెస్టారెంట్ సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా పార్వేట ఉత్సవం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవము మంగళవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు శ్రీమలయప్పస్వామివారు తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీ కృష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపము నందు పుణ్యాహము, ఆరాధన, నివేదనము జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదార్లకు తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి. శ్రీ కృష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. తరువాత శ్రీ మలయప్పస్వామివారు ముందునకు కొంత దూరము పరుగెత్తి వారి తరపున అర్చకులు బాణమువేసిన పిమ్మట వెనుకకు వచ్చారు. ఇట్లు మూడుసార్లు జరిగింది. శ్రీ మలయప్పస్వామివారు ఉత్సవము పూర్తయి మహాద్వారమునకు వచ్చి హత్తీరాంజీవారి బెత్తమును తీసుకొని సన్నిధిలోనికి వేంచేసారు. ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవము ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఉన్నతాధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యేతో సత్యవేడు ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని సత్య వేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం మంగళవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఇరువురు రాజకీయాలుపై చర్చించినట్లు తెలిసింది,

## చంద్రబాబును కలిసిన నియోజకవర్గ ఇన్చార్జి డా.వి.ఎం.థామస్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నారావారిపల్లెలో మంగళవారం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇంచార్జ్ డాక్టర్ వి ఎం థామస్ కలిశారు వారికి విడివిడిగా శాలువా కప్పి సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట థామస్ సతీమణి శాంతి రెడ్డి ఉన్నారు

## వాలీబాల్ టోర్నమెంట్ విజేత ఎసీ హీరోస్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా ఎసే హీరోస్ టీం నిలిచి ట్రోఫీ గెలుచుకుంది. సంక్రాంతిని పురస్కరించుకొని వాయుపుత్ర ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో విన్నర్ ఎస్ హీరోస్ టీం, రన్నర్గా కిషోర్ టీం నిలిచింది. పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన తిరుపతి ఒలపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, భీమాస్ హెూటల్ అధినేత అశోక్ కాసారం హరీష్లు హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాయుపుత్ర ఆర్ట్స్ అధినేత బి.సోమసుందరం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైభవంగా కైలాసగిరి స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షణం





**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దక్షిణ కైలాసంగా విరాజిల్లుచున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి స్వామి దేవస్థానంలో కొలువు దీవెన శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు అశేష భక్తజనుల మధ్యలో ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వారు గిరి ప్రదక్షిణాలు పాల్గొను భక్తులకు అందరికీ కూడా ప్రసాద వితరణ చేయడం జరిగింది, అంతేకాకుండా అంజూరు మండపం వద్ద భక్తులందరికీ భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామారావు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అధికారులు అందరూ ఎంతో శ్రమకోర్చి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎస్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం